# పెద్దలకు మాత్రమే



## శ్రీరంగం ఎస్సెస్

## పోజు

**హెచ్చరిక**

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి**

**ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.**

# సెంటర్ సెన్సేషన్

డాక్టర్ ఆనంద్ ఈ మధ్యే సెక్స్ థెరపీలో డిగ్రీ తీసుకున్నాడు సెక్సు సమస్యల చికిత్స గురించి "సెక్స్ క్లినిక్" పెట్టేడు.

మధ్య తరగతి కుటుంబీకుడు. అంతగా ఉండలేనివాడు. అతిత్వరలో ధనికుడు అవాలన్న తపన ఉన్నవాడూ అయిన ఆనంద్‌కి బాగా తెలుసు అత్యధిక శాతం ప్రజలకి సెక్సు సమస్యలున్నాయనీ, అవి తీర్చగలిగిన వాడు బిలియనీర్ అవుతాడనీ.

అతను బోర్డుకట్టిన మర్నాటినించీ పేషంట్ల గురించి ఎదురుచూడసాగేడు.

మొదటిరోజు ఎవరూ రాలేదు. రెండోరోజు రాత్రి పన్నెండు గంటలకు క్లినిక్ తలుపు ఎవరో కొట్టేరు. ఇల్లూ, క్లినిక్ వొకటి కావడంనించి లైటువేసి తలుపు తీసేడు. ముసుగుమనిషి లోపలికి వస్తూ "లైటార్పివేయండి ప్లీజ్" అంటూ అర్థించాడు. ముసుగు మనిషి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి "లైటు తీసేయండీ" అంటే ఎవరికైనా అనుమానం, భయం రెండూ కలుగుతాయి.

భారీ పర్సనాలిటీ ఆనంద్‌ది. వచ్చినవాడు పీలగా, సన్నగా ఉన్నాడు. కొంచెం దడదడతో లైటు తీయకుండానే "ఎందుకు" అన్నాడు ఆనంద్.

"ఎవరైనా నన్ను మీ దగ్గర చూస్తే నాకు ఏదో బలహీనతలున్నాయనీ పుకార్లు లేవదీస్తారు"

ఆనంద్ లైటు ఆర్పివేసాడు.

అప్పుడు వచ్చిన అతను తన ముసుగును తీసివేసేడు.

"చెప్పండి" అన్నాడు ఆనంద్

"నాకు ' హెచ్‌పి అలవాటు వుంది"

"హెచ్‌పి" అంటే అన్నాడు ఆనంద్

"అదే హస్త ప్రయోగం"

"మీ వయస్సు"

"పదహారేళ్ళు"

"ఏం చదువుతున్నావు?"

"మెట్రిక్ చదువుతున్నాను"

"వొకసారి పరీక్షచేస్తాను. అంటూ లైటు వేయబోయాడు" ఆనంద్.

"వొద్దు. నలుగురికి తెలిసిపోతుంది" అంటూ ఆ కుర్రాడు ఆనంద్ చేతిని పట్టుకున్నాడు.

ఎంత నచ్చచెప్పినా ఆనంద్‌ని లైటువేయనీయడు. విసిగిపోయిన ఆనంద్ సరే అని అతన్ని కొన్ని ప్రశ్నలు అడిగి "మళ్ళీరా" అన్నాడు వొక వారం తర్వాత.

స్టూడెంట్ వొక పదిరూపాయలు చేతిలో పెట్టేడు.

ఆనంద్ అతనితో "ఎంత ఇస్తున్నావు" అన్నాడు.

"పది రూపాయలు" అన్నాడు కాలేజీ కుర్రాడు.

"నా ఫీజు యాభై" అన్నాడు ఆనంద్.

"నేను స్టూడెంట్‌ని. ఈ నెల బస్‌పాస్ డబ్బులు మీకు ఫీజుక్రింద ఇచ్చేసాను. నా దగ్గర అంతకంటే లేదు"

"సర్లే" అని ఆ డబ్బులు జేబులో పెట్టుకుని "వారం తర్వాత వచ్చినప్పుడు మళ్ళీ ఫీజు ఇవ్వాలి" అన్నాడు.

"ఇస్తాను కానీ పదికంటే ఎక్కువ ఇవ్వలేను" అన్నాడు. అతను అలా అన్నప్పుడు అతని ఇంట్లో రోజూ అతని టిఫిన్ గురించి ఇచ్చే రూపాయి కళ్ళ ముందర మెదిలింది.

"సరే" అని అతను వెళ్ళబో

తూంటే ఆనంద్ అతనితో "మళ్ళీ రాత్రే వస్తావా" అన్నాడు.

"పగలువస్తే బాగుండదుకదండీ" అంటూ వెళ్ళిపోయాడు.

ఇరవైనాలుగు గంటలూ పేషంట్లు లేక బోర్‌గా వుంది. ఎప్పుడైతే ఏమిటిలే అని ఆనంద్ కాంప్రమైజ్ అయ్యేడు అతని గురించి. కాని ఆనంద్‌కి ఆ తర్వాత తెలిసింది. అది అంతం కాదని ఆరంభం అని రోజూ రాత్రంతా అతని తలుపు శబ్దం అయ్యేది. వచ్చేవాళ్లు లైటు వేయనిచ్చేవాళ్లు కాదు. తలుపు తీయబోయే ముందు తను తలుపు తీయకుండానే లైటు ఆర్పేయండి" అంటూ అనేవారు.

ఇప్పటిదాకా ఆనంద్‌కి వొకే చీకటి వ్యాపారం గురించి తెలుసు. కాని ఇది కూడా ఇంచుమించు అలానే నడుస్తుందనిపించింది. ఆ వ్యాపారంలో లైటు వేయనీయరు.

తమ ముఖం చూడకూడదంటాడు. అంతా రహస్యంగా జరిపించుకుంటారు.

రెండు మూడు రోజులు జరిగే విధం నవ్వు తెప్పించింది. కాని వారం తర్వాత అతనికి విసుకు మొదలైంది. రాత్రి సరిగ్గా పన్నెండు తర్వాత బిజినెస్ మొదలు అయ్యేది తెల్లవారి అయిదుదాకా సాగేది.

తన ఇంట్లో ఒక పేషంటు ఉన్నప్పుడు మరొకడు తలుపుతట్టేవాడు కాదు. పేషంటు వెళ్ళిన అయిదు నిముషాలకు తను నడుం వాల్చగానే శబ్దం అయేది.

వొకళ్ళ తర్వాత వొకళ్ళు, వొకళ్ళ కంట బడక్కుండా మరొకళ్ళు వస్తూన్నట్టు చాలా సిస్టమేటిక్‌గా వస్తున్నారు. వీళ్ళు ఇలా ఎలా వస్తున్నారా అని వొకరోజు పరిశోధించాడు.

సందు నలుమూలల్లో నలుగురు నక్కి కనిపించారు. అందరి కళ్ళూ తన క్లీనిక్‌వైపే. అంటే వొకడు వెళ్ళడం చూసి మరొకడు వస్తున్నాడన్నమాట. తన వీధి ఎప్పుడు వీధిలైట్లతో పగలులాగ వుండేది ఎప్పుడూ వొక వారం నించి వీధి చీకటి అయిపోయింది.

అన్ని లైట్లూ ఎవరో పగలగొట్టేసారు. అమావాస్య రాత్రి ఆకాశంలా వుంది తన వీధి.

ఎలెక్ట్రికల్ డిపార్టుమెంట్ వాళ్ళకి కంప్లెయింట్ ఇచ్చేడు ఒకసారి. వాళ్ళు పొద్దున్న దీపాలు వేసేరు. రాత్రికల్లా మళ్ళీ ఎవరో పగులగొట్టేసేరు.

వాళ్ళు వెయ్యం అన్నారు తను కంప్లెయింట్ మళ్ళీ వేస్తే. వీధిలో దీపాలు లేకపోవడం నుంచి వీధికాస్త సర్దుబడగానే పేషంట్లు రావడం మొదలుపెట్టేవారు.

ఇల్లంతా చీకటిచేసి, ఆ చీకట్లో ఏదో రహస్యం చెబుతున్నట్టు చెవిలో గుసగుసలాడేవాళ్ళు పేషంట్లు.

రాత్రంతా చెప్పేవాళ్ళు. ఇక చాలు మీ బాధ నాకు తెలిసింది అన్నా వినరే.

●ందరూ రాత్రి హాయిగా బ్లూఫిల్ములు చూసుకుంటూ లేక భార్య దగ్గర సరసం చేస్తూన్న సమయంలో హస్త ప్రయోగాల గురించీ, ఇంపొటెన్సీ గురించి తన చేతులు పట్టుకుని చీకటిలో చెప్పేవారు. ఛీ ఇదేం బ్రతుకు అనిపించింది. కానీ డబ్బు కనీస అవసరాల డబ్బు ఆక్కడనించే వస్తుంది. అందుకే.

ఒక కన్ఫెషన్‌లా వినేవాడు. రాత్రంతా చెత్తవినడం— పగలు పడుకోవడం ఇదొక దినచర్య అయింది. ఈ పట్నంలో రెడ్‌లైట్ ఏరియా, నా ఇల్లూ— ఈ రెండుస్థలాల్లోనే రాత్రి గుసగుసలూ, పగలు నిద్రా అనుకొనేవాడు అప్పుడప్పుడూ.



ఆరునెలలు ఆరు యుగాల్లా గడిచేయి. వొకరోజు పొద్దున్న పదిగంటలకు ఆనంద్ మంచినిద్రలో వుండగా వీధి తలుపు శబ్దం అయింది. తెలుపులు మెల్లిగా తట్టడంలేదు. విరగ్గొట్టేస్తున్నారెవరో

నిదురలేస్తూ "నా ఇంటి తలుపు పగలు తట్టడమా" అన్న విస్మయంతో తలుపు తెరిచేడు.

అయిదున్నర అడుగుల కండరాలు తిరిగిన ఒక వ్యక్తి.

అప్పుడే ఆవలిస్తూన్న ఆనంద్



తో "నువ్వేం డాక్టరువయ్యా పది అయినా పడుకున్నావు" అన్నాడు.

ఆ మాటల్లో కరుకుదనం ఆనంద్ నిదురను ఎగురగొట్టివేసింది.

"చెప్పండి" అన్నాడు. అతన్ని లోపలికి రమ్మనకుండానే అతను లోపలికి వచ్చి కుర్చీలో కూర్చుంటూ ఆనంద్‌ని కూడా "కూర్చో" అన్నాడు.

ఆనంద్ కుర్చీలో కూర్చున్నాడు.

"చెప్పండి" అన్నాడు ఆనంద్

"నేను ఎవరో తెలుసా"

తెలియదన్నట్టు తలూపేడు ఆనంద్.

అతను తన గురించి చెప్పేడు. అతనో పెద్ద పొలిటికల్ పార్టీ వర్కర్ అట. మరో ఆరునెల్లో ఎలెక్షన్లలో నిలబడపోతున్నాడట. ఆనంద్ అంతా సావధానంగా విన్నాడు.

చివరికి అతను "నేను నీ దగ్గరికి ఎందుకు వచ్చేనో తెలుసా?" అన్నాడు.

"తెలీదన్నాడు" ఆనంద్.

"నా భార్య నా దగ్గరికి రావటంలేదు. ఆమె ఎవరితోనో పోతూంటుంది. వాడు ఎవడో కూడా నాకు తెలుసు. ఆమె వాడి దగ్గరికి పోకూడదు "అర్థం అయిందా" తలూపేడు ఆనంద్.

"నేను కావాలంటే వాడ్ని క్షణాల్లో లేపేయగలను. కాని వాడ్ని లేపేయడం నించి నా భార్య నా దగ్గరికి రాదు. మరొకడితో మొదలుపెడుతుంది. అందుకే నీవు దాన్ని నా దగ్గరికి వచ్చేటట్టు చేయాలి.

ఆనంద్ నోరు మెదపలేదు అవాక్కయిపోతున్నాడు.

"నీ గురించి అంతా నాకు తెలుసు. నా గురించి నీకు తెలియదు. నా భార్య నా దగ్గరికి రాకపోయినా నిన్ను చంపేస్తాను. దాన్నీ చంపేస్తాను. ఆఖరికి నేను కూడా చస్తాను"

అప్రతిభుడయ్యేడు ఆనంద్.

వచ్చినతని మాటలు రఫ్‌గా వున్నాయి. అతని మాటల్లో నిజాయితీ తొంగిచూస్తుంది. అతను నిజంగా తన్ను చంపేసేటట్టున్నాడు.

టీ త్రాగకుండానే నిద్ర ఎగిరిపోయింది.

"ఏంటి అల్లా చూస్తున్నావు" అంటూ అడిగేడు అతను. ఆ సెక్స్ స్టార్వ్‌డ్ ఫేస్‌లో ఒక హంతకుడు కనిపించేడు.

ఆ నిముషంలో తనుగాని ఏం అన్నా అతని కసి అంతా అతని భార్యా ప్రియుడ్ని వదిలి తన మీదే తీర్చుకొనేటట్టుంది.

అందుకే "సరే" అన్నాడు ఆనంద్.

అప్పటికి అతనిలో వున్న టెన్షన్ అంతరించింది. ఆస్థానంలోనే దుఃఖం అలుముకుంది.

"ఆనంద్ బాబూ! నా భార్య నా దగ్గరికే రానియ్యదు. ఇవాళ రేపు అంటూ చాలా చాపికపట్టేను

నేను ఇంట్లో ఉన్నప్పుడల్లా అది బావి దగ్గరే వుంటుంది. నేను దగ్గిరికివస్తే బావిలో దూకుతానంటుంది. ఆ బావి తాటిచెట్టు లోతుంది. పడితే ఎముకలు కూడా దక్కవు" అతని కంట్లో కన్నీళ్ళు" అందుకే నేను బయట వుంటాను. అది ఇంట్లో వుంటుంది. నేను ఇంట్లోకి వెళ్ళేటప్పుడు నేను గట్టిగా "ఏమే నేను వస్తున్నాను అని అరిచి వెళ్తాను లోపలికి. అలా అనకపోతే అది భయపడి సరిగ్గా బావిలోకి భయంతో పరిగెట్టి పడిపోతుందేమోనని. నేను ఇంట్లో— అది బావి గట్టుమీద. నేను బయట అది ఇంట్లో. ఇది నా బ్రతుకు. నన్ను ఇంట్లోకి చేర్చగలిగేది నీ వక్కడివే" అంటూ చేయి పట్టుకుని దీనంగా "బాబూ ఈ పనిచేయలేకపోయేవా నువ్వు బ్రతికి వుండవు" కఠినంగా మారిపోయింది అతని గొంతుక.

"సరే" అన్నాడు ఆనంద్ గత్యంతరంలేక.

"అయితే ఇప్పుడే పద" అన్నాడు అతనులేస్తూ ఆనంద్ ఆటోలో

**ఈ పేజీతో సెంటర్ సెన్సేషన్ కథ అయిపోతుంది. చదవడం అయిపోగానే (అవసరం అనుకుంటే) దాచేసుకోం**

అతని ఇంటికి వెళ్ళేడు. అతను ఇంటి తలుపు తట్టేడు. తలుపు మెల్లగా తెరచుకోవడం బయటినుంచి అతను "పరుగెత్తకు మెల్లిగా వెళ్ళు" అనడం.

అటు తర్వాత నడక శబ్దం. శబ్దం అంతం కాగానే అతను తలుపుతెరవడం.

ఆమె సరిగ్గా బావి గట్టు దగ్గర స్టూల్ వేసుకుని కూర్చుంది. అతను దూరంనించే "ఇతను డాక్టర్ ఆనంద్. నీతో మాట్లాడేందుకు వచ్చేడు" అని ఆనంద్‌తో నేను ఇక్కడ వుంటే నీ ట్రీట్‌మెంట్‌కి అడ్డం. రెండుగంటల్లో వస్తాను" అని వెళ్ళిపోయేడు.

రెండుగంటల తర్వాత అతను వచ్చేటప్పటికి ఆనంద్ ఆమె నవ్వుతూ మాట్లాడుకుంటూ కనిపించేరు. సంతోషించిపోయాడు అతను

రెండురోజులు ఆనంద్ ఆ ఇంటికి వచ్చేడు. మూడోరోజు ఆనంద్ దగ్గరికి వచ్చి అతను కేరింతలు కొడుతూ "నా భార్య బావిదగ్గరకి వెళ్ళడం మానేసింది" అన్నాడు.

నీ మేలు ఎప్పటికీ నేను మరువలేను అని మూడు ఎవరో వచ్చేరు అన్నాడు. ఆనంద్ గుమ్మం వైపు చూసేడు.

ఆమె

"నువ్వు రోజూ ఇంటికి రావడం, నేను బయటికి వెళ్ళిపోవడం—పక్కవాళ్లు చూస్తే బాగుండదు. అందుకే ఈరోజునుంచి ఆమె నీ దగ్గరికే వస్తుంది అంటూ ఆమెని ఆనంద్‌తో వదిలి బయటికి వెళ్ళబోతూ

"బాబూ ఆమెని నా దగ్గరికి వచ్చేలా తొందర్లో వెయ్యవా" అన్నాడు. ఆనంద్ తలూపేడు.

అతను వెళ్ళిపోయేడు.

వారం రోజుల తర్వాత అతను ఆనంద్ చేతులు పట్టుకుని "బాబూ గ్రాండ్ సక్సెస్" అన్నాడు ఆమెకి వినపడకుండా.

"ఏమిటి?" అన్నాడు ఆనంద్

"ఇప్పుడు అది వాడి పేరు చెబితేనే అసహ్యించుకుంటూంది. ఎటువంటి మనిషిని ఎలా చేసేసేవయ్యా. నువ్వు చాలా గొప్పవాడివి. నేను వచ్చే ఎలెక్షన్లలో గెలిస్తే నిన్ను ఏమిచేస్తానో నువ్వే చూస్తుందు" అని ఇవాళనించి కాస్త ఎక్కువ డోస్ ఇయ్యి. కావాలంటే మరో మూడుగంటలు రోజుకి ఎక్కువ వుండనీ. కాని సరిగ్గా వారంలో ఆమె నా దగ్గరికి రావాలి. వాడంటే అసహ్యం వచ్చింది. నేనంటే ఇంకా ప్రేమ రాలేదు. నామీద ఆమెకు ప్రేమ పుట్టించు సరిగ్గా వారం రోజులలో" అన్నాడు అతను.

"సరే" అన్నాడు ఆనంద్.

సరిగ్గా నాలుగురోజుల తర్వాత అతను ఆనంద్‌తో నువ్వు నిజంగా చాలా గొప్పవాడివయ్యా. ఈరోజు నా భార్య నా దగ్గిరికి వస్తానంటూంది. పెళ్ళి అయిన రోజు ఎలా అలంకరించుకుందో అలానే అలంకరించుకుని వస్తానంది"

"అయితే ఈరోజు ట్రీట్‌మెంట్‌కు ఎందుకు" అన్నాడు ఆనంద్.

"రాత్రిలోపల మనస్సు మార్చుకోకుండా" అని ఆనంద్‌కి కవరు అందించేడు అతను.

"ఇది ఏంటి" అన్నాడు ఆనంద్.

"నీ ఫీజు"

ఆనంద్ అందుకున్నాడు. అతను వెళ్ళి మూడుగంటలు అయినా ఆమె రాలేదు. ఆనంద్‌కి కారణం అంతుబట్టలేదు. అతనికి ఈ మధ్య పగలు ఎలా గడుస్తున్నాయో కూడా తెలియనంత ఆనందంగా రోజులు నడిచిపోతున్నాయి. రోజూ ఉన్న రొటీన్‌లో ఖాళీ ఏర్పడేటప్పటికి ఆనంద్ వుండలేకపోయేడు. ఆటోలో ఆమె ఇంటికి వెళ్ళేడు. తాళం వుంది.

ప్రక్కవాళ్ళను అడిగేడు.

"వాళ్ళు వచ్చిన పని అయిపోయిందట. ఈ రోజే ఖాళీ చేసి వెళ్ళిపోయేరు. చాలా సంతోషంగా వెళ్ళిపోయేరు. మాకు స్వీటుపంచి మరీ వెళ్ళిపోయారు అన్నారు వాళ్ళు"

"వాళ్ళు ఇక్కడికి ఎందుకు వచ్చేరట" అన్నాడు ఆనంద్ అనుమానంగా.

"వాళ్ళకి పిల్లలులేరని చికిత్స చేయించుకుందామని వచ్చేరట. ఆమెకు నెలతప్పింది ట్రీట్‌మెంట్‌తో. ఇంక ఇక్కడ ఎందుకని వెళ్ళిపోయేరు"

ఆనంద్ కాళ్లకింద భూమి కదిలినట్టు అయింది. అతనికి మెల్లిగా అర్థం కాసాగింది వాళ్ళు ఆడిన నాటకం.

అతనికి వెంటనే— రాత్రి తలుపుల మీద శబ్దాలూ

చీకటిలో మారుమూలల్లో నక్కి వున్న మనుష్యులూ—

వీధిదీపాలు లేని సందులూ—

రహస్యంగా చెవిలో చెప్పే గుసగుసలూ—

అన్నీ మనసులో మెదులుతుంటే— నాకూ చీకటి వ్యాపారస్థులకు ఏం భేదం? అని గొణుగుతూ నడవసాగేడు.

—వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *



డబ్బింగ్

హీరోలు సుమన్, రాజశేఖర్ అనగానే వారికి డబ్బింగ్ చెప్పే సాయికుమార్ గుర్తుకొస్తాడు.

వీరి ప్రతి సినిమాకీ సాయికుమారే 'వాయిస్' ఇస్తుంటాడు.

అయితే ఇటీవల వచ్చిన చిత్రం 'మహాయజ్ఞం'లో సుమన్‌కి సాయికుమార్‌కి బదులుగా గాయకుడు నాగూర్‌బాబు డబ్బింగ్ చెప్పాడు.

ఎస్పీబాలు తరహాలోనే పాటలు పాడగల్గే గాయకుడు నాగూర్‌బాబు ముందు ముందు డబ్బింగ్‌లో కూడా బిజీ అవుతాడేమో.

—బి.వి.జగన్మోహన్‌రావ్

